# ఆచార్య ఎం.ఎన్. వెంకటేశ కు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం అవార్డు

తేదీ: 02.02.2024

ద్రావిడ విశ్వవిద్యాలయం జానపద విభాగ ఆచార్యులు ఎం ఎన్ వెంకటేశ కు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం 'ప్రొఫెసర్ కె.జి.కుందనగర్ గాడినాడ సాహిత్య పురస్కారం'తో సత్కరించారు. కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గారి చేతుల మీదుగా ఈ అవార్డుతో పాటు తో రూ. ఐదు లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందుకున్నారు. కన్నడ అధ్యయన రంగంలో ఆయన చేసిన సేవలకు గాను ఈ అవార్డు లభించింది.

ఈ సందర్భంగా ద్రావిడ విశ్వవిద్యాలయం తరపున ప్రొఫెసర్ ఎం ఎన్ వెంకటేశ ను ఘనంగా సత్కరించారు. వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధు జ్యోతి గారు, కలెక్టర్ ఆచార్య టి అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఏకే వేణుగోపాల్ రెడ్డి వర్సిటీ తరఫున పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధు జ్యోతి మాట్లాడుతూ... కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక అవార్డు వర్సిటీ జానపద విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ ఎంఎన్ వెంకటేశకు దక్కడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు ఆయనకు రావడం వర్సిటీకి గర్వకారణం అని అన్నారు. వర్సిటీలో మరిన్ని అవార్డులు ఇక్కడ అధ్యాపకులకు రావాలని ఆకాంక్షించారు. ఇకపై ప్రతి సంవత్సరం వర్సిటీలో సంవత్సరం మొత్తం అవార్డులు అందుకున్న అధ్యాపకులను ప్రత్యేకంగా సన్మానించె కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు.

అనంతరం రెక్టార్ ఆచార్య టి అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఏకే వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఆచార్య ఎం ఎన్ వెంకటేశకు అవార్డు రావడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. వర్సిటీలో ప్రతి సంవత్సరం అవార్డు అందుకున్న అధ్యాపకులను సన్మానించాలని ఉపాధ్యక్షులు తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వర్సిటీలోని వివిధ విభాగంలోని అధ్యాపకులు అవార్డులు పొందుతున్నారని.. వారందరూ వర్సిటీకి తెలియజేస్తే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

అనంతరం వర్సిటీలోని అధ్యాపక ఆధ్యాపకేతర బృందం ఆచార్య ఎం ఎస్ వెంకటేశాను పులమలలు శాలువాలతో సత్కరించారు.

- డా. ఎం ఎస్ దుర్గా ప్రవీణ్, పి ఆర్ ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం కుప్పం.


DRAVIDIAN UNIVERSITY













